కథానిక

బాలకవి సన్మానం

'కవిమిత్ర'

౧

గోదావరీతీరాన్నుండి వచ్చాడని మా ఆవిడ ఎప్పుడైతే చెప్పిందో అప్పుడే నాకు గుండెల్లో రాయిపడింది.

నా కతనంటే అంతో యింతో ఇష్టం లేదని కాదు. అతను బుద్ధిమంతుడూ, మంచివాడూ, రాజకీయాలు మాట్లాడడూ, డబ్బు దేబుకులడగడూ—ఇంకా అతనిలో అనేక సద్లక్షణాలున్నాయి కూడాను. అయితే ఏం? చంద్రుడికి కళంకంఉన్నట్టు అతనికి పద్యాలు రాసే వ్యసనం ఒకటి ఉంది. కొందరికి వస్త్రమూ, సిగరెట్లూ ఎట్లా అలవాటో అతనికి పద్యాలు రాయటం అట్లా అలవాటు. పొద్దున్నే కాఫీ పుచ్చుకోగానే కాసినిపద్యాలు రాస్తాడు. మళ్ళీ భోంచెయ్యగానే కాసిని పద్యాలు రాస్తాడు సాయంత్రం ఇంటికి రాగానే భోజనాత్పూర్వమూ, తిరిగి పడుకోబోయే లోపుగానూ వేరో కాసినీ పద్యాలు రాసి నిద్రపోతాడు

పద్యాలు రాయటంకూడా ఒక వ్యసనమా ఏమిటి? పోనిస్తూ అనికొందరు నన్ను మందలించవచ్చు; వాళ్లకి తెలీదంటాను ఒకసారి అతను వెళ్ళికి వెళ్ళాడు. అయిదు రోజుల పాటు అతనికి పద్యాలు రాసుకునేటందుకు ఎడా తెరిపి లేకపోయింది. అతని ముఖం ఛిద్రంగా అయిపోయింది. అన్నం సహించలేదు. నిద్రలేక కళ్లు ఎర్రగా క్యోకుల్లే అయిపోయినై. అందరి మీదికీ కాట్లు కుక్కలా పడసాగాడు. అయితే రోజు ఇక ఎవరికీ కనపడకుండా చెరువు గట్టుకుపోయి మొర్రోని చెరువులో బర్రెలమీదో తాటలు కొట్టే గొల్ల ల్లలమీదా తనకున్న ప్రసిద్ధిగల కవులను స్మరించటం మానేశాడు, పత్రికల వాళ్లని తిట్టటం జాస్తి చేశాడు

మన్య పత్రికల వాళ్లంచేశారో నాకు అర్థం కాలేదు చాలా పత్రికలవాళ్లు అతని పద్యాలు వేసుకున్నారు ఈ పత్రికల వాళ్లకు వదినం ప్రచురించటంలో ఉండే చిత్తశుద్ధిజ్ఞానం పద్యాలు ప్రచురించటంలో కూడా ఉండరాదా అని నేను అనుకున్నాను కూడానూ

ఏమైనా మా గ్రామానికి "గోవు" ఒక్కడే బాలకవి అతన్ని మేం అభిమానించి తీరాలి అభిమానించాం

౨

ఆరోజు అతను నా ఇంటికి వచ్చి వస్తుడు నేను లేను. "నేను వచ్చి వెళ్ళానని చెప్పండి." అని మా ఆవిడతో చెప్పి వెళ్లాట్ట. ఏవో పద్యాలు చదువుకొడుకొబోలనుకున్నాను. ఒక అరగంటన్నా పని పాడూ. ఏ పని పాడుచేసుకుందామా అని ఆలోచిస్తుండగా అతను వచ్చాడు.

స్నానం చెయ్యబోతున్నా నేను మీద తువాలా వేసుకుని బయటి అరుగుమీదికి వచ్చి చాప వేసి, విచారంగా "కూర్చోవోయ" అన్నాను.

"స్నానం చెయ్యబోతున్నట్టున్నారే" అన్నాడు.

"అవును...ఇంకా భోంచెయ్యలేదు. బజారుపని ఎంతకీ తెమల్లేదు." అన్నాను. అతనికి జాలి పుకుతుందని ఏ కోశానా నాకు ఆశలేదు. మధ్యాహ్నం రెండు గంటలదాకా నన్ను భోజనానికి లేవనీకుండా కూచోబెట్టిన రోజులున్నై. ఇప్పుడు పన్నెండున్నరే అయింది.

"ఓహో", అన్నాడు పరధ్యానంగా.

అయిదు నిమిషాలు ఒకరి కొకరుగా ఒకరం కూచున్నాం. "మూగ గొంతు విడిచి మ్రోడు భావాల" తోపాటు, మూగ గొంతు విడని భావాలను కూడా అతనితో పంచుకోవటం నాకు పరిపాటే.

"మనఊరు సర్కసు వస్తోంది. పోస్టర్లు చూచారా?" అన్నాడు "గోవు."

ఎటూ కానివేళ కమున్నవాడల్లే వచ్చి నన్ను స్నానానికి పోనీకుండా కూర్చున్న

స్నానం చేయబోతున్నట్టున్నారే...

వాడు, నాలుగు పద్యాలు చదివి, నాలుగు ప్రశ్నలు వేసి తనచారిన తాను పోతే దిక్కుమాలిన సర్కసు రాబోతున్నదని నాకు శుభవార్త చెబుతాడా? నాకు మండిపోయింది. నేనేమీ అనలేదు.

"పోస్టర్ల మీద ఏనుగుల బొమ్మలు కూడా ఉన్నాయి" అంటూ అతను నిట్టూర్చాడు.

నాకు జాలేసింది. అతను, పాపం, సర్కసుమీద ఎన్నడూ పద్యాలు రాయలేదు కాబోలు.

"ఒక రోజు పోదాం", అన్నాను.

"చూడండీ, సర్కసువాళ్లు ఏనుగుల్ని అద్దెకిస్తారా? సైకిళ్ళూ అవీ యిచ్చినట్టు?" అన్నాడతను, గొప్ప ఆలోచన తట్టిన ఉత్సాహం కనబడుతూ.

"ఎవరికన్నా కావాలా ఏమిటి?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"మాటవరసకన్నా లెండి," అన్నాడు మళ్ళీ మౌనముద్రవహిస్తూ.

మళ్ళీ పదినిమిషాలు గడిచింది.

"చూడండి, గజారోహణం యోగం వల్లగాని ప్రాప్తించదని మీరు నమ్ముతారా?" అన్నాడు.

"అదంతా శుద్ధ అబద్ధం నేను మద్రాసువెళ్ళినప్పుడు జాలో రెండణాలుపారేసి గజారోహణయోగం పట్టించుకున్నాను" అన్నాను

"ఆసర్కసువాళ్లు ఒక్కరోజు ఏనుగు ఎంత అద్దె తీసుకుంటారో తెలిస్తే బాగుండును" అన్నాడు.

"అద్దె దండగకూడా ఎందుకు? ఎవరన్నా మీకు సన్మానం చేసేస్తే సరిపోతుంది" అన్నాను

"అబద్ధమాడితే పాతకం చుట్టుకుంటుంది నేనీమాట బైటకారానికన్నాను అతని మీద నెలలతరబడి పేరుకుపోయున్న విసుగు మరో విధంగా బయటపెట్టటానికి శక్తి లేకా, మాకు అన్నమూ, నీళ్ళూ లేకుండా నిలవేసి శ్రద్ధాప్రసంగం చేస్తున్నాడే అన్న

మన ఊరు సర్కసు వస్తోంది పోస్టర్లు చూచారా? . పోస్టర్ల మీద ఏనుగులబొమ్మలుకూడా ఉన్నాయి.

గ్రంథపరిచయము

ప్రభుత్వాదాయ వ్యయములు మన దారిద్ర్యము

[పబ్లిక్ ఫైనాన్స్ అండ్ అవర్ పావర్టీ-శ్రీ జె. సి. కుమారప్ప ప్రచురణ నరసీపట్నం పబ్లిషింగ్ హౌస్, అమ్మకదారు. మూడవ ఎడిషన్, రెండవ ముద్రణ సెప్టెంబరు 1948 వెల రూ 1-8-0.]

శ్రీ జె. సి. కుమారప్పగారు అమెరికాలో కొలంబియా విశ్వవిద్యాలయములో, సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త సెలిగ్మన్ గారి వద్ద పరిశోధన జరుపుమా, బ్రిటిష్ పరిపాలన కాలములో భారతప్రభుత్వ ఆదాయవ్యయములు భారతదేశమున కెట్లు హానికరముగా నిర్వహింపబడుచుండెనో విపులముగ, సులభశైలిలో రచియించి, గాంధీ మహాత్ముడు అప్పుడు నడుపుచున్న 'యంగ్ ఇండియా' పత్రికలో వ్యాసముల రూపేణా ప్రచురించిరి. తరువాత, 1930 వ సం.లో ఆ వ్యాసములన్నింటిని సంపుటీకరించి, గాంధీజీ తొలిపలుకుతో ఒక పుస్తకరూపమున నవజీవన పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించిరి. ఆ పుస్తకము మూడవ ఎడిషన్ ఇప్పుడు రెండవ పర్యాయము ప్రచురింపబడినది.

భారతదేశములో బ్రిటిష్ పరిపాలన ఆరంభము కాకపూర్వము (సుమారు క్రీ. శ. 1800 సం. ప్రాంతమున) భారతప్రజల పరిస్థితి, అనాటి చరిత్రకారులు-ముఖ్యముగా ఆంగ్లేయులు-వర్ణించిన దానితో, బ్రిటిష్ పరిపాలన స్థిరముగా నెలకొనిన తర్వాత (సుమారు క్రీ. శ. 1900 సం. ప్రాంతమున) భారతప్రజల పరిస్థితి-ముఖ్యముగా ఆంగ్లేయ-చరిత్రకారులే వర్ణించిన పరిస్థితితో పోల్చి, బ్రిటిష్ పరిపాలనలో భారతప్రజల పరిస్థితి నెడిపోయినదని కుమారప్పగారు రుజువుచేసిరి. అటుపైన, భారతప్రభుత్వ ఆదాయ వ్యయములలో ప్రతిబిక్క ఒక్కయమును ప్రత్యేకముగ పరిశీలించి, మన దేశంలో విధించబడుతూన్న పన్నులు మనదేశ పరిశ్రమలకు ఏరీతిగా నష్టము కలిగించు చు, విదేశములనుండి దిగుమతులను ప్రోత్సహించుచున్నవో, విద్య, ఆరోగ్యము, వ్యవసాయము మొదలైన అభ్యుదయకర శాఖలకు తక్కువ పొమ్మిచ్చి, పైర్లు, పోలీసు, పరిపాలన శాఖలకు ఎక్కువసొమ్ము ప్రత్యేకించి, దానిని విదేశీయుల లాభముకొరకు కట్టు ఖర్చుచేయుచున్నారో, ప్రపంచములోకెల్ల ఎక్కువ శాతమును ఆదాయమును రక్షణకొరకు ప్రత్యేకించి, దానిని పూర్తిగా బ్రిటన్ లాభముకొరకే ఎట్లు ఖర్చు చేయుచున్నారో కుమారప్పగారు తమ సహజ సులభశైలిలో, ప్రతి వ్యక్తికి దక్కుగా బోధపడునట్లు వివరించిరి. భారతప్రభుత్వ ఋణమును గురించి ప్రస్తావించుచు, బ్రిటనుకు పారాణ్యము చేకూర్చిపెట్టుటకు భారతదేశ ధనము ఎట్లు వినియోగింపబడినదీ, వివరించి, సుమారు 1806 కోట్ల రూపాయలు ఈవిధముగా బ్రిటన్ లాభము పొందినదని వీరు అంచనా వేసిరి. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలములో మనదేశము లలో వస్తువులుకొని స్టర్లింగు నిలవలు ఎట్లు పెంచినదీ వివరించుచు ఒక ప్రత్యేక అధ్యాయము ఈముద్రణలో చేర్చబడినది. చేతి ఆర్థిక పరిస్థితిని (1927-28) తెలియజేయు చెక్కులు, సుమారు 30 వేదీలు అనుబంధములో నివ్వబడినవి. బ్రిటిష్-భారతదేశ ఆర్థిక సంబంధాలనుగురించి ఆలోచించుటకు కరాచీ కాంగ్రెస్‌లో నియమింపబడిన కమిటీ నివేదికకూడ అనుబంధముగా నివ్వబడినది.

ప్రస్తుత కాలపరిస్థితులకు సంబంధించినది గాకపోయినా, భారతదేశ ప్రస్తుత దైన్యమునకు కారణములైన విషయములు, నిష్పాక్షికముగా, పెద్దల పుస్తకములకంటే ఉదాహరణములతో, అంకెల సహాయముతో, విపరముగా తెలియజేయబడినవి. కాబట్టి ఈ పుస్తకము, ఇంకనూ విశేషాదరణ పొందదగియున్నది.

సీ. వెం. సు.

* * *

సుడిగుండం

కర్త: కాకరపర్తి కృష్ణశాస్త్రి—ప్రచురణ: స్వర్ణలతా పబ్లిషర్స్, కాకినాడ—వెల రూపాయి.

ఈ జేబులు గల ఈ పుస్తకంలో "సుడిగుండము." "ఇల్లగోచి సింగారము," అనే రెండు నాటిక లున్నాయి.

"సుడిగుండము" అనేది సాంఘిక ప్రయోజనం కలనాటిక. అయితే రచనలో ఏకాగ్రతలేని, కారణంచేత ఈ సాంఘిక ప్రయోజనంతోపాటు, ఇది వృత్తంతో సంబంధంలేకుండా రచయితయొక్క ఇతర ప్రయోజనాలు—ఉ. ఆధునిక కవితా ధోరణులను అధిక్షేపించడం; ఏకస్వర్తులలో తగలడానికి కాబోలు, కవితలు అర్థం చేసుకోలేని విదుర్లు, పాత్రలమీద విపరడం వగైరా—ప్రాముఖ్యం వహిస్తున్నాయి. ఇందుచేత ఇది మూడో తరగతి రచనగా పరిణమించింది.

"ఇల్లగోచి సింగారము" అనే "హాస్య రస ఏకాంకిక"లోని హాస్యం రసజ్ఞులైన వారికి విస్మయం కలిగించేదిగా ఉంది. అందులో ఒక చాదస్తపు బ్రాహ్మణ్ణి కొందరు పుర్రవాళ్లు "హాస్యానికి" జరుపొన్న కరమైన స్థితిలో ఇరికిస్తారు.

రచయిత తనకు "గ్రామ్య" భాషపై "కీలింపు" అని చెప్పుకొన్నప్పటికీ వ్యావహారికంలో సంభాషణలు రాసే దక్షత ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. వీరు శిల్పాన్ని గౌరవిస్తే చక్కని ఏకాంకికలు రాయగలవారని ఆశించవచ్చు.

"బిల్లగోచి సింగారము" అనే నాటిక ఈ ప్రచురణలలోనే ప్రత్యేక గ్రంథంగా ముద్రించబడింది. దాని వెల 6 అణాలు.

* * *

"జంతుబలి గురించి గాంధీ మహాత్ముడు"

హౌస్ ఇండియన్ హ్యూమానిటేరియన్ వాగ్, మద్రాసు, వారి ప్రచురణ. భాష ఆంగ్లం.

మద్రాసు రాష్ట్రంలో హిందూ దేవాలయాలలో జంతుబలి నిషేధించుతూ ఆదిత్యన్ ప్రకటపెట్టిన బిల్లుపాలనూ, ఎసెంబ్లీలో ఉపన్యాసాలూ, గాంధీజీ స్వీయ చరిత్రలో జంతు బలిని గురించి వ్రాసిన భాగాలూ ఈ గ్రంథంలో ఉన్నవి.

శ్రీ లలితా లాపము

కర్త: విశాల చంద్రమౌళి శాస్త్రి-ప్రకాశకులు, పంచాగ్నుల విశ్వనాథ భాగవతార్ గారు, కొంతి సంస్థానం-109 పద్యాలు- ఫర్మా సైజు.

రాయల హిందీ తెలుగు పహేలీ కితాబ్

కర్త: విద్వాన్ వీ. సి. కామాక్షి రావు- ప్రచురణ కర్తలు: రాయలు అండ్ కో, కడప- వెల 9 అణాలు.

ఈ పొట్టి పుస్తకంలోని భాషా, విషయాలూకూడా పిల్లలకు ఉత్సాహాన్నీ, విజ్ఞానాన్నీ ఇవ్వదగినవిగా ఉన్నవి

గాంధీజీ పటం

మద్రాస్ యునైటెడ్ ఆర్టిస్ట్స్ వారు మహాత్మా గాంధీచిత్రం పట మొకటి తక్కువిది ప్రచురించారు. సిపియా రంగులు, 14" × 10" సైజువున్న ఈ పటంలో బాపూజీ బాసిపీట లేకుండా కుంద హారం చేస్తున్నాడు. వెల 0-8-0, వలసిన వారు యునైటెడ్ ఆర్టిస్ట్స్ లజ్ కార్నర్ మైలాపూర్, మద్రాస్-4 కు వ్రాసి తెప్పించుకో వచ్చును.

బాలకవి సన్మానం

ఈ సన్మానం జరిగేరోజు తీరుతుంది నేను పేరిక ఎక్కడ మా బాలకవిని గురించి గంభీరోపన్యాసం ఇచ్చే తీరుతాను అంతా అయినాక మా బాలకవి నా మీద అసహ్యపడ్డాడు. ఇంటి దగ్గిర కంఠస్థం చేసుకుని చదివే తీరుతాడు. చివరకు చిల్లు లేమన్నా ఉంటే మా ఆహ్వాన సంఘానికి అచ్చులోకి తప్పేది లేదు అది మా "గోవు" చిత్తమూ మాభాగ్యమూనూ, కనక మీరు మాత్రం, సన్మానం నాటికి తప్పక మా వూరు దయచేసి మా బాలకవిని ఆశీర్వదించి మరీ వెళ్లండి సంఘమరణమన్నారు పెద్దలు

దినబద్దా తప్పించుకోనే ఉపాయంలేదు

ఈ సన్మానం జిల్లాప్రదర్శంగా జరగదని కూడా నేను మీకు మాట ఇవ్వలేను ఇప్పటికే 249 మంది కవులూ, రచయితలూ, లీడర్లూ, యాక్టర్లూ, మొదలైనవారు బాలకవిగారి పై ప్రశంసలు సంచికలో ముద్రణకు పంపారు కొందరు మావూరుకూ నన్నూకూడా మెచ్చుకున్నారు

ఇది ఇతర కవి సన్మానాలవంటిది కాదని రుజువు చేయటానికి నాకు కించిత్తయినా ఆధారం కనబడటంలేదు. డబ్బు మాటలా నీకీ, ఎంతడబ్బు పోగయింది? ఎవరిచ్చారో ఎవరు ప్రోత్సహిస్తున్నారో నాకుగాని మాకోశాధికారికి గాని తెలియదు అయితే కవిసన్మానాలకి చాలడబ్బే కావాలనే భ్రమకూడా నాకిప్పుడు తొలగిపోతున్నది.

ఎట్లాగూ ఈ సన్మానం జరిగే తీరుతుంది నేను పేరిక ఎక్కడ మా బాలకవిని గురించి గంభీరోపన్యాసం ఇచ్చే తీరుతాను అంతా అయినాక మా బాలకవి నా మీద అసహ్యపడ్డాడు. ఇంటి దగ్గిర కంఠస్థం చేసుకుని చదివే తీరుతాడు. చివరకు చిల్లు లేమన్నా ఉంటే మా ఆహ్వాన సంఘానికి అచ్చులోకి తప్పేది లేదు అది మా "గోవు" చిత్తమూ మాభాగ్యమూనూ, కనక మీరు మాత్రం, సన్మానం నాటికి తప్పక మా వూరు దయచేసి మా బాలకవిని ఆశీర్వదించి మరీ వెళ్లండి సంఘమరణమన్నారు పెద్దలు

ఇది ఇతర కవి సన్మానాలవంటిది కాదని రుజువు చేయటానికి నాకు కించిత్తయినా ఆధారం కనబడటంలేదు. డబ్బు మాటలా నీకీ, ఎంతడబ్బు పోగయింది? ఎవరిచ్చారో ఎవరు ప్రోత్సహిస్తున్నారో నాకుగాని మాకోశాధికారికి గాని తెలియదు అయితే కవిసన్మానాలకి చాలడబ్బే కావాలనే భ్రమకూడా నాకిప్పుడు తొలగిపోతున్నది.

ఎట్లాగూ ఈ సన్మానం జరిగే తీరుతుంది నేను పేరిక ఎక్కడ మా బాలకవిని గురించి గంభీరోపన్యాసం ఇచ్చే తీరుతాను అంతా అయినాక మా బాలకవి నా మీద అసహ్యపడ్డాడు. ఇంటి దగ్గిర కంఠస్థం చేసుకుని చదివే తీరుతాడు. చివరకు చిల్లు లేమన్నా ఉంటే మా ఆహ్వాన సంఘానికి అచ్చులోకి తప్పేది లేదు అది మా "గోవు" చిత్తమూ మాభాగ్యమూనూ, కనక మీరు మాత్రం, సన్మానం నాటికి తప్పక మా వూరు దయచేసి మా బాలకవిని ఆశీర్వదించి మరీ వెళ్లండి సంఘమరణమన్నారు పెద్దలు

ఆరోజు అతను నా ఇంటికి వచ్చి వస్తుడు నేను లేను. "నేను వచ్చి వెళ్ళానని చెప్పండి." అని మా ఆవిడతో చెప్పి వెళ్లాట్ట. ఏవో పద్యాలు చదువుకొడుకొబోలనుకున్నాను. ఒక అరగంటన్నా పని పాడూ. ఏ పని పాడుచేసుకుందామా అని ఆలోచిస్తుండగా అతను వచ్చాడు.

స్నానం చెయ్యబోతున్నా నేను మీద తువాలా వేసుకుని బయటి అరుగుమీదికి వచ్చి చాప వేసి, విచారంగా "కూర్చోవోయ" అన్నాను.

"స్నానం చెయ్యబోతున్నట్టున్నారే" అన్నాడు.

"అవును...ఇంకా భోంచెయ్యలేదు. బజారుపని ఎంతకీ తెమల్లేదు." అన్నాను. అతనికి జాలి పుకుతుందని ఏ కోశానా నాకు ఆశలేదు. మధ్యాహ్నం రెండు గంటలదాకా నన్ను భోజనానికి లేవనీకుండా కూచోబెట్టిన రోజులున్నై. ఇప్పుడు పన్నెండున్నరే అయింది.

"ఓహో", అన్నాడు పరధ్యానంగా.

అయిదు నిమిషాలు ఒకరి కొకరుగా ఒకరం కూచున్నాం. "మూగ గొంతు విడిచి మ్రోడు భావాల" తోపాటు, మూగ గొంతు విడని భావాలను కూడా అతనితో పంచుకోవటం నాకు పరిపాటే.

"మనఊరు సర్కసు వస్తోంది. పోస్టర్లు చూచారా?" అన్నాడు "గోవు."

ఎటూ కానివేళ కమున్నవాడల్లే వచ్చి నన్ను స్నానానికి పోనీకుండా కూర్చున్న



మన ఊరు సర్కసు వస్తోంది పోస్టర్లు చూచారా? . పోస్టర్ల మీద ఏనుగులబొమ్మలుకూడా ఉన్నాయి.

వాడు, నాలుగు పద్యాలు చదివి, నాలుగు ప్రశ్నలు వేసి తనచారిన తాను పోతే దిక్కుమాలిన సర్కసు రాబోతున్నదని నాకు శుభవార్త చెబుతాడా? నాకు మండిపోయింది. నేనేమీ అనలేదు.

"పోస్టర్ల మీద ఏనుగుల బొమ్మలు కూడా ఉన్నాయి" అంటూ అతను నిట్టూర్చాడు.

నాకు జాలేసింది. అతను, పాపం, సర్కసుమీద ఎన్నడూ పద్యాలు రాయలేదు కాబోలు.

"ఒక రోజు పోదాం", అన్నాను.

"చూడండీ, సర్కసువాళ్లు ఏనుగుల్ని అద్దెకిస్తారా? సైకిళ్ళూ అవీ యిచ్చినట్టు?" అన్నాడతను, గొప్ప ఆలోచన తట్టిన ఉత్సాహం కనబడుతూ.

"ఎవరికన్నా కావాలా ఏమిటి?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"మాటవరసకన్నా లెండి," అన్నాడు మళ్ళీ మౌనముద్రవహిస్తూ.

మళ్ళీ పదినిమిషాలు గడిచింది.

"చూడండి, గజారోహణం యోగం వల్లగాని ప్రాప్తించదని మీరు నమ్ముతారా?" అన్నాడు.

"అదంతా శుద్ధ అబద్ధం నేను మద్రాసువెళ్ళినప్పుడు జాలో రెండణాలుపారేసి గజారోహణయోగం పట్టించుకున్నాను" అన్నాను

"ఆసర్కసువాళ్లు ఒక్కరోజు ఏనుగు ఎంత అద్దె తీసుకుంటారో తెలిస్తే బాగుండును" అన్నాడు.

"అద్దె దండగకూడా ఎందుకు? ఎవరన్నా మీకు సన్మానం చేసేస్తే సరిపోతుంది" అన్నాను

"అబద్ధమాడితే పాతకం చుట్టుకుంటుంది నేనీమాట బైటకారానికన్నాను అతని మీద నెలలతరబడి పేరుకుపోయున్న విసుగు మరో విధంగా బయటపెట్టటానికి శక్తి లేకా, మాకు అన్నమూ, నీళ్ళూ లేకుండా నిలవేసి శ్రద్ధాప్రసంగం చేస్తున్నాడే అన్న



వీరు తలను వాడునది
బాకుసుం
బలకర్ధక గుణాలు గల కేశతైలము
సి. కె. సేన్ & కం., లిమిటెడ్,
జబాకుసుం హౌస్ కలకత్తా, 12.
బ్రాంచి: 29, కులుటోలా.

కర్షకుని ఆనందము

తరచు పొలానికి వెళ్లడం ఇంతవరకు ఒక క్రమతో కూడిన పనిగా ఉండేది తన క్రొత్త "రాయల్ ఎన్‌ఫీల్డ్" మీద ఎక్కువ తరచుగా దూరాన ఉన్న పొలానికి వెళ్లకలుగుచున్నాడు. అందువలన ఇతనికి క్రమతగ్గి టైము కలిసివస్తుంది తన "రాయల్ ఎన్‌ఫీల్డ్" మీద ప్రయాణాన్ని అనుభవిస్తాడు.

"రాయల్ ఎన్‌ఫీల్డ్" 125 cc
విడిభాగాలు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నవి.
గాలన్ ఒక్కంటికి 120 మైళ్లు
రాయల్ ఎన్‌ఫీల్డ్
మోటారు సైకిల్
కొద్దికొద్ది మొత్తాలుగా చెల్లింపుకు ఏర్పాట్లుగలవు
TRADE MARK
ALL LIKE A GUN
ది మద్రాస్ మోటార్స్ లిమిటెడ్,
మోటారు సైకిల్ నిపుణులు,
4/9, బ్రాడ్వే, మద్రాస్-1
అధరైజ్డ్ సేల్ డీలర్లు—గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలందు ది ఆటోమొబైల్ అండ్ జనరల్ ట్రేడింగ్ కంపెనీ, గవర్నరుపేట రెజవాడ గుంటూరు తెనాలి అండ్ ఏలూరు కొత్తగోదావరి జిల్లా మెసర్సు ది వెంకన్న అండ్ బ్రదర్సు, అనకాపల్లి, పెంగుపూరు మరియు మైసూరు స్టేట్ మెసర్సు వి. ఎస్ టి అండ్ సన్సు, పోస్టు బాక్సు నెం 19, కాష్ బజారు బిర్దిపూరు, పెద్దు మార్కెట్ రోడ్డు, బెంగుళూరు